ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 108 ఆదివారం 20-04-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## ప్రజలకు అండగా గులాబీ జెండా


### సన్నాహక సమావేశంలో నిరంజన్ రెడ్డి

**జోగులాంబ గద్వాల,ఏప్రిల్19:** ప్రజలకు అండగా గులాబీ జెండా ఎల్లప్పుడూ ఉంటుందని, ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకొంటుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈనెల 27న వరంగల్‌లోజరిగే రజతోత్సవ సభకు భారీగా జన సమీకరణలో భాగంగా శనివారం కేటి దొడ్డి మండలం పా గుంట గ్రామం వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు-చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామం నుంచి గులాబీ జాతరకు దండుగా కదలి రావాలని పిలుపునిచ్చారు. సభకు వచ్చే ముందు ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేయాలన్నారు. రాష్ట్ర ఏర్పాటు- నుంచి ఇప్పటివరకు రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాటు-పడ్డారని వివరించారు. రాష్ట్ర ఏర్పాటు- కోసం పదవులను సైతం లెక్కచేయక చావు దాక వెళ్లి తెలంగాణను సాధించిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. ?కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని లక్ష్యంతో అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిఈపారు. 25 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రస్థానాన్ని రజతోత్సవ సభ ద్వారా భావితరాలకు స్ఫూర్తి కలిగించేందుకు సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేసీఆర్ విలువ బీఆర్ఎస్ అవసరం ప్రస్తుతం ప్రజలకు తెలిసి వచ్చిందన్నారు. ఉమిత్యాల తండాకు చెందిన కొంతమంది యువకులు మాజీ మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సమావేశంలో నాయకులు బాస్ హనుమంతు నాయుడు, నాగరిదొడ్డి వెంకట రాములు, కురువ పల్లయ్య ,చక్రధరరావు, శ్రీరాములు , మోనేష్ తదితరులు పాల్గొన్నారు .

వరుసగా తొమ్మిదోసారి బిజెడి

## అధ్యక్షుడిగా నవీన్

### బిజెపి అసత్య కథనాలను నిలదీయాలని పిలుపు



**భువనేశ్వర్,ఏప్రిల్19:** ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ బిజెడి అధ్యక్షుడిగా వరుసగా తొమ్మిదవసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన శనివారం బిజెడి పార్టీ కార్యకర్తలకు బిజెపి తప్పుడు కథనాలను బయటపెట్టాలని పిలుపునిచ్చారు. బిజెడి రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో శంఖ భవన్‌లో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆ పార్టీ సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.కె దేబ్.. నవీన్ పట్నాయక్‌ను ఆ పార్టీ అధ్యక్షుడిగా ప్రకటించారు. ఆయన అధ్యక్షుడిగా ఎన్ని-కై-న తర్వాత పార్టీ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో మన పార్టీకి ఎక్కువ ఓట్లు-వచ్చినప్పటికీ మనం స్వల్ప తేడాతో ఓటమిని అంగీకరించాము. ఎందుకంటే బిజెపి చేసిన తప్పుడు కథనాలను సమర్థవంతంగా ఎదుర్కొనలేకపోయాము. ఈ తప్పుడు కథనాల్ని బయట పెట్టడంలో మనం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి. సోషల్ మీడియాను మెరుగుపరచుకోవాలి. టెక్నాలజీ సహాయంతో ప్రజలకు నిజం చెప్పాలి. -టె-క్నాలజీ లేకుండా ప్రజలకు చేరువ కాలేము' అని ఆయన అన్నారు. ??నాకు బిజెడి కార్యకర్తలపై నమ్మకం ఉంది. వారే మన సేవా సందేశాన్ని ప్రతి గ్రామానికి చేరవేస్తారు అని పట్నాయక్ అన్నారు. తన తండ్రి బిజు పట్నాయక్ భావజాలం బిజెడికి మార్గదర్శక సూత్రంగా కొనసాగుతోందని అన్నారు.

## అభివృద్ధిలో ప్రపంచంతో

# తెలంగాణ పోటీ

### ఢిల్లీ పరిస్థితులు చూసి గుణపాఠం తెచ్చుకోవాలి
### మూసీరివర్ ఫ్రంట్ అభివృద్ధికి కొందరు అడ్డు
### జపాన్ తెలుగు సమాఖ్య సదస్సులో సిఎం రేవంత్




**హైదరాబాద్,ఏప్రిల్19:** అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. శనివారం జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలుగు వారు భాగం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని.. రాష్ట్రంలో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. టోక్యోలో రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామన్నారు. మూసీనది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీ పరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని.. ప్రపంచంతో పోటీ-పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ-, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం. తెలంగాణకు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటు-తో ప్రపంచంతోనే మనం పోటీ- పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

## నాన్న లేకున్నా..అమ్మ కష్టపడి

# చదివిస్తోంది

### అమ్మకోసం ఇకనుంచి మంచిగా చదువుకుంటా
### కన్నీళ్లు పెట్టించిన చిన్నారి సాత్విక ప్రసంగం
### భావోద్వేగానికి గురైన హరీష్ రావు



**సిద్దిపేట,ఏప్రిల్19:** ముక్కుపచ్చలారని ఓ చిన్నారి కథ విని మాజీ మంత్రి హరీశ్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రి చనిపోయినా కష్టపడి చదువుతున్న ఆ చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకున్నారు. సిద్దిపేటలో స్కూల్ విద్యార్థులకు 'భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఓ చిన్నారి మాట్లాడుతూ.. నా పేరు సాత్విక.. నేను ఇక్కడికి రావడానికి మా అమ్మే కారణం.. నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయాడు. అప్పటినుంచి మా అమ్మే నన్ను మంచిగా చూసుకుంటుంది. కానీ నేనే ఊరికే తిడుతుండేదాన్ని. నేను ఇప్పటినుంచి మా మమ్మీని మంచిగా చూసుకుంటాను. మా మమ్మీకి మంచి పేరు తీసుకువస్తాను. ధన్యవాదాలు అని ఆ చిన్నారి వలవలా ఏడ్చేసింది. ఇక ఆ చిన్నారి చెప్పిన మాటలకు.. హరీశ్‌రావు కూడా కన్నీరు పెట్టుకున్నారు. సాత్వికను దగ్గరకు చేరదీసి ఏడ్వొద్దని చెప్పారు. తన పక్కన కూర్చోబెట్టుకుని ఆ పాపను ఓదార్చారు.అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. అమ్మానాన్నల గౌరవాన్ని తమకు అర్థమయ్యేట్టు- చెప్పి, వాళ్ల విలువ తెలిసేటట్టు- చెప్పి, మనందరికి కళ్లు తెరిపించినటువంటి పిల్లలను చప్పట్లతో అభినందించాలి. ఈ పిల్లల బాధలు విని ప్రతి ఒక్కరూ రియలైజ్ కావాలి. తల్లిదండ్రుల విలువ ఏంటో అర్థమైందని అనుకుంటున్నా.. ఐ లవ్ మై పేరెంట్స్, ఐ లవ్ మై టీచర్స్ అని ప్రామిస్ చేయండి.. జీవితాంతం తల్లిదండ్రులు, టీచర్లను ప్రేమించాలి. అమ్మ కంటే మంచి కోరుకునే వారు ఈ భూమ్మీద ఎవరూ ఉండరు. ఫోన్లు చూస్తూ టైమ్ వేస్ట్ చేయొద్దు. అమ్మ మాట వినండి.. గౌరవించండి.. ఇవాళ్టి నుంచి మీ అందరిలో మార్పు వస్తుందని ఆశిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# మరోమారు హైడ్రా దూకుడు

### - ఎపి ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత - మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు

**హైదరాబాద్,ఏప్రిల్19:** హైడ్రా మరోమారు దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. ఆక్రమణలకు పాల్పడింది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు.ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు అధికారులు తెలిపారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. ఇకపోతే అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మియాపూర్ వరల్డ్ వన్ స్కూల్ వెనుక ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేస్తోంది. షెడ్లను జెసిబిల సహాయంతో కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగాయి. గతంలో సంబంధిత వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన స్పందించకపోవడంతో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని సర్వే నెంబర్ 213, 214 ,215 ,216 లో స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో శ్రీరంగపురం కాలనీ, సుందరయ్య కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ లతో పాటు- సుమారు 7, 8 కాలనీ స్థానికులు హైడ్రా అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. రహదారి కబ్జా చేసి చుట్టూ కొంతమంది వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయారు.

# సమతుల ఆహారం..వ్యాయామం

### - ఇవే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష - వరల్డ్ లివర్ డే కార్యక్రమంలో అమిత్ షా




**హైదరాబాద్,ఏప్రిల్19:** సమతుల ఆహారంతో పాటు, తగిన వ్యాయామంతోనే ఆరోగ్యంగా ఉండగలమిన కేంద్రహోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. దేశ యువత ఆరోగ్యంపై దృష్టిసారించాలని సూచించారు. దానివల్ల మరో 40-50 ఏళ్లు జీవించి, దేశ వృద్ధికి దోహదం చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా దిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...తన వెయిట్ లాస్ జర్నీని వెల్లడించారు. తాను పాటిస్తోన్న జీవనశైలిని మంత్రి వెల్లడించారు. తగిన నిద్రపోవాలి. నీరు, శరీరానికి సరిపడే పౌష్టికాహారం తీసుకోవాలి. ఇక రోజూ చేసే వ్యాయామం నాకెంతో ఉపయోగపడింది. అందుకే నేను ఇప్పుడు మీ ముందు ఇలా నిల్చున్నాను. నేను ఎలాంటి అల్లోపతి మందులు, ఇన్సులిన్ తీసుకోవడం లేదు. 2020 నుంచి కొనసాగుతోన్న ఈ తరహా వెయిట్ లాస్ జర్నీలో.. నిద్ర, వ్యాయామం అత్యంత కీలకం. వాటిని అంతా సీరియస్‌గా తీసుకోవాలి. శరీరం కోసం రెండు గంటల వ్యాయామం, మెదడు ఆరోగ్యం కోసం ఆరు గంటల నిద్ర ఉండాలి. ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. నా అనుభవం నుంచి ఇదంతా చెప్తున్నానని మంత్రి వెల్లడించారు. ఇదివరకు ప్రధాని మోదీ కూడా ఇలాంటి సూచనలే చేసిన సంగతి తెలిసిందే. తమ అదనపు బరువును తగ్గించుకోవాలని ప్రజలకు మోదీ సూచించారు. అనేక వ్యాధులకు ఊబకాయమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా, వంటనూనెల వినియోగాన్ని 10 శాతం తగ్గించడం ద్వారా శరీరంలోని అధిక కొవ్వును కరిగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మన జీవనశైలితో ముడిపడిన వ్యాధులతో మన ఆరోగ్యానికి భారీ ముప్పు పొంచిఉంది. ఊబకాయం వాటిల్లో ఒకటి. ఇది అనేక వ్యాధులకు మూలకారణంగా నిలుస్తోంది. 2050 నాటికి దేశంలో ఊబకాయుల సంఖ్య 44 కోట్లకు చేరుతుందని ఓ నివేదిక పేర్కొంది. ఈ సంఖ్య చాలా పెద్దది..భయపెట్టేది. నివేదికలోని అంశం వాస్తవరూపం దాలిస్తే..ప్రతిముగ్గురిలో ఒకరు ఊబకాయంతో బాధపడతారు. ఈ పరిస్థితి తలెత్తకుండా ప్రజలు తమ ప్రయత్నాన్ని ప్రారంభించాలి. అదేవిధంగా వంటనూనెల వాడకాన్ని 10 శాతం తగ్గించాలని గతంలోనే సూచించా. వంటనూనెల కొనుగోలును 10 శాతం తగ్గిస్తామంటూ ప్రతిఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలి. క్రమం తప్పకుండా చేసే వ్యాయామం, సైక్లింగ్‌తో ఊబకాయం దూరమవుతుంది' అని మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే.

## గుజరాత్‌లో బిజెపిని

# ఓడించి తీరుతాం

### - కొత్త నాయకత్వాన్ని తీసుకుని వస్తాం - మా వ్యూహాలు మాకున్నాయి: రాహుల్



**అహ్మదాబాద్,ఏప్రిల్19:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, బీజేపీని ఓడించగలిగే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ నైతిక్థసైర్యం కోల్పోయినట్టు కనిపిస్తున్న ప్పటికీ రాష్ట్రంలో బీజేపీని ఓడిస్తామని పార్టీ సీనియర్ నేత,లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. గుజరాత్‌కు చెందిన ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ...ఆర్ఎస్ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనే విషయం ప్రజలకు తెలుసునన్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. దీనిపై జిల్లాలకు చెందిన సీనియర్ నేతలను తాను కలుసుకున్నానని, చక్కటి చర్చలు జరిగాయని తెలిపారు. పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తామని చెప్పారు. ఇటీవల రాహుల్ గాంధీ మోడాసాలో జరిగిన కాంగ్రెస్ జిల్లా కార్యకర్తల సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఇదే విషయం స్పష్టం చేశారు. పార్టీ వ్యూహాలను వివరిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గుజరాత్‌లో పార్టీని పునర్వ్యవస్థీకరించేందుకు తీసుకుంటున్న చర్యలను రాహుల్ ప్రస్తావిస్తూ, దీనిపై చాలా నెలలుగా పార్టీ సీనియర్ నేతలు, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరాటమని అన్నారు. నాయకుల మధ్య పోటీ వినాశకరమని, నిర్మాణత్మకం కాదని నేతలు తనకు చెప్పారని అన్నారు. పార్టీలో నాయకత్వ సవాళ్లను గురించి మాట్లాడుతూ, గుర్రాలలో రెండు రకాలు ఉంటాయని, ఒకటి రేసులకు ఉద్దేశించినవని, రెండో రకం పెళ్లిళ్లకు ఉద్దేశించినవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్నిసార్లు వెడ్డింగ్ హార్స్‌లను రేసులకు, రేసింగ్ హార్స్‌లను పెళ్లిళ్లకు పంపుతున్నట్టు నాయకులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. సరైన నేతలకు సరైన బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని రాహుల్ అన్నారు.

## భూభారతి చట్టం ద్వారా వీలైనంత త్వరగా

# అధికారులు భూ సమస్యలను పరిష్కరించాలి

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 19**

మడికొండలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, తదితరులు పాల్గొన్నారు పెంబర్తి, రాంనగర్ గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ. హనుమకొండ: భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, ఈ చట్టం ద్వారా అధికారులు వీలైనంత త్వరగా భూ సమస్యలను పరిష్కరించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు.శనివారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండలోని ఆర్ఎన్ఆర్ గార్డెన్ లో భూభారతి చట్టం రైతుల చుట్టం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, కాజీపేట తహసిల్దార్ బావ్ సింగ్, ఇతర అధికారులు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తెచ్చిన భూభారతి చట్టం మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్డీఓ రాథోడ్ రమేష్ వివరించారు. రైతులు, ప్రజలు అడిగిన పలు భూ సమస్యలకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం చట్టం తీసుకువస్తామని ఆనాడు ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధరణి స్థానంలో రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చారని అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కష్టపడి భూభారతి చట్టాన్ని తెచ్చారని అన్నారు. డంపింగ్ యార్డ్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. మడికొండ వాసులకు డంపింగ్ సమస్య తీరబోతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చాడంటే మడమ తిప్పకుండా పనిచేస్తారని పేర్కొన్నారు. రైతు భరోసా అందిస్తామని హామీ ఇచ్చి అమలు చేశామన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తామని ఇచ్చినట్లు తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులు అహర్నిశలు కష్టపడ్డారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు, భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా అభిప్రాయాలను సేకరించి భూభారతి చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. రైతులకు పైసా ఖర్చు కాకుండా భూభారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చారని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలనేదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు మేరకు పాలకులం కాకుండా సేవకులుగా పనిచేస్తున్నామని అన్నారు. ధనికుల మాదిరిగానే రాష్ట్రంలోని పేదలు కూడా సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భూభారతి చట్టం ద్వారా ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా పరిష్కరించుకోవచ్చు అన్నారు. ధరణి పోర్టల్ ద్వారా సమస్యలను పరిష్కరించుకునే అవకాశం లేనందున అధికారులు కూడా ఏమీ చేయలేకపోయారని అన్నారు. భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం కోసం తహసిల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ల ద్వారా పరిష్కరించుకోవచ్చు న్నారు. అందరి ఆశీర్వాదాలతో తనను ఎమ్మెల్యేగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. వీలైనంత త్వరగా రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సదస్సులో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి విస్తృత అవగాహన కల్పించేందుకు సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి సర్వే అనేది కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. సర్వే లేకపోవడం కారణంగా భూ సమస్యలు తలెత్తుతున్నాయని, ఒక ఏరియాలో పొజిషన్ ఉండి పాస్ బుక్ మరో ఏరియాలో చూపించడం ద్వారా సమస్యలు వస్తున్నాయన్నారు. ఉన్న విస్తీర్ణం కంటే తక్కువ భూమి ఉన్నట్లు రావడం వలన ఇబ్బందులు వస్తున్నాయన్నారు. ఇలాంటివన్నీ కూడా భూభారతి చట్టం ద్వారా సవరించుకోవడానికి, వాస్తవ రికార్డులను కలిగి ఉండడానికి దోహద పడుతుందన్నారు. త్వరలో భూ భారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించి క్షేత్రస్థాయిలో సర్వే చేసి తప్పులను సవరించుకునే రికార్డులో నమోదు చేసుకునే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. అర్బన్ ప్రాంతం కావడంతో సాదాబైనామా జరగలేదని, భూభారతి ద్వారా రూరల్ ఏరియాలో సాదాబైనామా కోసం ఇంతకు ముందు దరఖాస్తు చేసుకున్న వారికి సవరించుకునే అవకాశం ఉందన్నారు. దీంతో అనంతరం రైతు భరోసా, ఇతర ప్రభుత్వ పథకాలు అందే అవకాశం ఉందన్నారు. మ్యూటేషన్ , సక్సేషన్ వంటి వాటిలో కూడా భూభారతి చట్టంలో అంశాలు ఉన్నాయని అన్నారు. భూమి కి సంబంధించిన ఆర్డర్ల విషయంలో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తహసిల్దార్, ఆర్డివో, కలెక్టర్, ఆ తదుపరి సీసీఎల్ఏకు అప్పీల్ తెలియజేయవచ్చన్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే అవగాహన సదస్సులో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్, లేదంటే తహసిల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ల వద్ద విజ్ఞప్తులను అందజేయవచ్చునని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా హసన్ పర్తి మండలంలోని పెంబర్తి, ఐనవోలు మండలంలోని రాంనగర్ గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులలో బేస్ మెంట్ వరకు నిర్మాణాలు పూర్తయిన వారికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా కాజీపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే, కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి పిఏసిఎస్ చైర్మన్ ఉదయ్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాలకు చెందిన రైతులు,ప్రజలు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం అందించాలి

**- గంగమ్మ కాలనీలో ఘనంగా పోషణ పక్షం కార్యక్రమం - పాల్గొన్న సీడీపీఓ లక్ష్మి ప్రసన్న, సూపర్ వైజర్ శారద**





**తొలిసమయం, కొత్తగూడెం ఏప్రిల్ 19 :**

పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని ఐసీడీఎస్ సిడిపిఓ అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పాల్వంచ ప్రాజెక్టు, లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల సెక్టార్ లోని క్రాంతినగర్ అంగన్‌వాడి కేంద్రంలో టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమానికి పాల్వంచ ప్రాజెక్టు ఐసిడిఎస్ సీడీపీఓ లక్ష్మిప్రసన్న, రేగళ్ల సెక్టార్ సూపర్ వైజర్ శారద ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సీడీపీఓ లక్ష్మిప్రసన్న మాట్లాడుతూ పోషణ పక్వాడా కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి సెంటర్లో నిర్వహించడం జరుగుతుందని పిల్లలు వయసుకు తగిన బరువు బరువుకు తగిన ఎత్తు లేకపోవడం వలన కలిగే నష్టాల గురించి తెలిపారు. పిల్లల్లో పోషణ లోపాన్ని అధిగమించడానికి బాలామృతం ఎంతగానో ఉపయోగపడుతుందని, అలాగే గర్భిణీలు నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నం చేయాలని, పుట్టిన గంటలోపు ముర్రుపాలు పిల్లలకు తాగించాలన్నారు. నిత్యజీవితంలో మిల్లెట్స్ యొక్క ప్రాముఖ్యత గురించి తెలియచేసి మహిళలు, గర్భిణులు పోషక విలువతో కూడిన ఆకు కూరలు, చిరుధాన్యాలు, పండ్లు తీసుకోవాలన్నారు. గర్భిణులు పౌష్టికా హారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చునన్నారు. ఇంట్లో ఆరోగ్యకరమైన ఆహారం ఎంపికలను ప్రోత్సహించాలని స్థానికంగా ఇప్ప పువ్వు వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వాటిని కూడ తమ ఆహారంలో భాగంగా తీసుకోవాలని వారికి సూచించారు. అనంతరం అంగన్వాడీ సెంటర్ ద్వారా అందుతున్న సదుపాయాలు, పౌష్టిక ఆహార సరుకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు చేసి, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరభ్యాసం చేయించారు. ఎంతో విన్నా ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్న తాను ఇక్కడికి, రాకముందు రేగళ్ల పరిధిలోని క్రాంతి నగర్ అంగన్వాడి గురించి ఎంతో విన్నానని గతంలో ఈ ప్రాంతం ఎలా ఉండేది ఇక్కడ అంగన్వాడి కేంద్రం ఏర్పడిన తర్వాత టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో ఎంతగా అభివృద్ధి చెందిందన్న విషయాన్ని తాను పేపర్లలో చదివానని, హైదరాబాద్లో కూడా ట్రైనింగ్ సమయంలో క్రాంతి నగర్ ప్రస్తావన వచ్చిందన్న ఆమె నేడు ఇదే ప్రాంతానికి సిడిపిఓగా వచ్చి ఇక్కడ ప్రజల్లో వచ్చిన మార్పుని ప్రత్యక్షంగా చూస్తున్నానని ఎంతో శ్రమకోర్చి అంగన్వాడి టీచర్ జ్యోతి వీరితో మమేకమైన తీరుని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ సెంటర్స్ టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు.



## మోర్తాల నర్సింగరావుని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 19**



లింగాల ఘనపూర్ మండలం కిష్టగూడెం గ్రామంలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి స్టేట్ బ్యూరో మోర్తాల నర్సింగరావు తండ్రి మోర్తాల సోమాజి నిన్న రాత్రి మరణించ డంతో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి స్వగృహానికి వెళ్లి పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన నారాయణ విద్యార్థి

**తొలిసమయం, హైదరాబాద్ /తార్నాక ఏప్రిల్ 19 :**



తార్నాక నారాయణ పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థి ఆయుష్ గోసామి సిఎన్ఏపీఏస్ పరీక్షలో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. రవీంద్రభారతిలో జరిగిన అవార్డు కార్యక్రమంలో ఆయుష్ గోస్వామిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా సిఏస్ కృష్ణప్రసాద్ రావు, పి. మురళీకృష్ణ, డా ఎం రామేశ్వర్ రావు, నారాయణ పాఠశాల జిఎం గోపాల్ రెడ్డి, నాగేంద్ర ప్రతాప్, ఏజిఎం బాల పరమేశ్వరావు, పాఠశాల ప్రిన్సిపాల్ పర్వీన్ లు విద్యార్థికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఆర్ డి హెడ్ మనోహర్, హైస్కూల్ కో-ఆర్డినేటర్ ఆజాద్, ఈ చాంప్స్ కో-ఆర్డినేటర్ లక్ష్మీ భవాని, హైస్కూల్ ఏడి సురేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లయన్స్ చారిటబుల్ కంటి ఆసుపత్రిని ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 19**

సమాజ సేవ, నాయకత్వం, సంక్షేమ కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ అంకితమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. రెవెన్యూ కాలనీలో లయన్స్ చారిటబుల్ ఐ హాస్పిటల్ ను వరంగల్ పార్లమెంటు సభ్యుల డాక్టర్ కడియం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం అన్నారు. లయన్స్ క్లబ్ వారి సేవలు నిస్వార్థమైనవని పేర్కొన్నారు. లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ వారు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు. ఉచిత కంటి పరీక్షలతో పాటు కంటి ఆపరేషన్ సేవలు అందించడం హర్షనీయం అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు. లయన్స్ చారిటబుల్ సేవలు అభినందనీయమని భవిష్యత్‌లో మరిన్ని సేవలు విస్తృతం చేయాలని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వెంకట్ రెడ్డి, లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు, లయన్స్ స్థానిక ఇంచార్జ్ దీపక్ భట్టాచారి, అడ్వైజర్ వెంకటేశ్వరరావు లయన్స్ హాస్పిటల్ కోఆర్డినేటర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య


**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 19**



హనుమకొండ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ న్యాయవాదుల ఆత్మీయ సన్మాన సమ్మేళన కార్యక్రమానికి వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో గల వివిధ బార్ అసోసియేషన్ల నుండి బార్ ఎలక్షన్లలో గెలిచినటువంటి న్యాయవాదులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సన్మానం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సమస్యల పై స్పందిస్తూ 41 సిఆర్పిసి విషయంలో పార్లమెంట్ దృష్టికి తీసుకు వెళ్తానని, స్థానికంగా న్యాయవాదులకు కావలసినటువంటి హౌస్ ప్లాట్స్ మరియు జూనియర్ న్యాయవాదులకు స్టైపెండ్ లాంటి విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి తప్పకుండా అందించేటట్లు చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయకర్, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతి అధ్యక్షులు వీరదాసు వెంకటరత్నం, ఎస్సీ ఎస్టీ న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి లావుడే సిద్దు నాయక్, హనుమకొండ బార అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మాతంగి రమేష్ బాబు, కొండపాకల కృష్ణ, నాగభూషణం, బండి మొగిలి, భాగ్యమ్మ, ముఖేష్ మరియు రమేష్ నాయక్ తదితర న్యాయవాదులంతా పాల్గొన్నారు.

# జల కుట్రల్లో దారి మళ్ళిన " సీతారామా"

**" సకల జీవ రాశులకు నీళ్ళే ప్రాణాధారం. మానవ నాగరికతాభివృద్ధికి, సామాజ వికాసానికి, ఆర్థిక ప్రగతికి నీటి వనరే మూలాధారం. ఒక ప్రాంతంలో ఉన్న నదులు, కాలువలు, జలాశయాలు ఆప్రాంతంలో నివసిస్తున్న ప్రజల జీవన ప్రమాణ స్థాయిని, సామాజిక పురోగతిని, ఆర్థికాభివృద్ధిని నిర్ణయిస్తాయి. పాడి పంటలు పరిశ్రమల అభివృద్ధిలో జలాశయాలు నదులు కీలక భూమిక పోషిస్తాయి. నదీ తీరాలు నాగరికత చిహ్నాలుగా వెలుగొందుతాయి. ప్రపంచంలో అనేక పోరాటాలు ఉద్యమాలు నీళ్ల కోసం జరిగాయి, నేడు జరుగుతున్నాయి. భవిష్యత్తులో నీళ్ల కోసం యుద్ధాలు కూడా జరగవచ్చు. తెలంగాణ ఉద్యమం కూడా ప్రధానంగా నీళ్ల కోసమే జరిగింది. ఆంధ్ర ప్రాంత నాయకుల నీళ్ల దోపిడీనీ ప్రశ్నిస్తూ మానీళ్లు మాకే కావాలని 70 సంవత్సరాలుగా తెలంగాణ ప్రజల అనేక పోరాటాలు, ఉద్యమాలు, బలిదానాలు, త్యాగాల ఫలితంగా జూన్ 2, 2014లో తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడింది".**






**విశ్వ జె. న్యాయవాది**
**రాష్ట్ర ఉపాధ్యక్షులు**
**తెలంగాణ విద్యావంతుల వేదిక**
**విశ్వ సమాజం వ్యవస్థాపకులు**

జలయజ్ఞం పేరుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకులు తెలంగాణలోని గోదావరి నీళ్ళను దుమ్ముగూడెం అనికట్ ద్వారా నాగార్జునా సాగర్ కు తరలించి అక్కడ నుండి కోస్తాంధ్రకు, రాయలసీమకు తరలించాలనే కుట్రతో దుమ్ముగూడెం టైల్-పాండ్ ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులివ్వగా తెలంగాణా ఉద్యమకారులు, ప్రజలు దీనిని వ్యతిరేకిస్తూ తీవ్రమైన ఆందోళనలు, ఉద్యమాలు చేశారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పాడ్డాకా తెలంగాణా ప్రభుత్వం దుమ్ముగూడెం టైల్-పాండ్ ప్రాజెక్టును రద్దు చేయడం హర్షించదగ్గ విషయం. ఆతర్వాత తెలంగాణ ప్రభుత్వం దుమ్ముగూడెం ఆనికట్ నుండి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల ఉమ్మడి సరిహద్దు ప్రాంత (ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, పాలేరు శాసనసభ నియోజక వర్గాలు) ప్రజలకు త్రాగు-సాగు నీరందించాలానే ప్రధాన ఉద్దేశంతో ప్రతిపాదనలను సిద్ధంచేశారు. ఆ ప్రతిపాదనల ఆధారంగానే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఫిబ్రవరి 16, 2016న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు శాసన సభ నియోజకవర్గంలోని టేకులపల్లి మండలం రోళ్లపాడు గ్రామంలో సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈప్రాజెక్టు క్రింద మొత్తం 24 మండలాల ప్రజలకు సాగు, త్రాగు నీరు అందించేందుకే సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని చేపడుతున్నామని శంకుస్థాపన రోజున సభాముఖంగా కెసిఆర్ వెల్లడించారు. అదే విషయం ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియాల్లో విస్తృతంగా ప్రచారం జరిగింది. గోదావరి నదిపై భద్రాచలానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న దుమ్ముగూడెం రాజీవ్ సాగర్ (దుమ్ముగూడెం ఆనికట్/ సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు) నుండి గోదావరి నీటిని లిఫ్టుల ద్వారా తరలిస్తూ ఇల్లందు నియోజక వర్గం, టేకులపల్లి మండలం, రోళ్ళపాడు వద్ద నిర్మించనున్న రోళ్ళపాడు బ్యాలన్సింగ్ రిజర్వాయర్ లో నిలువ చేస్తూ అక్కడి నుండి సీతారామ ప్రాజెక్ట్ ఫేజ్ -1 కాల్వ ద్వారా ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాల భూములకు సాగు నీరు, ప్రజలకు త్రాగు నీరు అందించడం. పేజ్ -2 కాలువ ద్వారా నాగార్జున సాగర్ ఆయకట్టుగా ఉన్న పాలేరు చెరువుకు నీళ్లు అందించడం లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్ ను నిర్దేశించారు. **G.O.M.S NO.11, Irrigation & CAD (Projects-1) Department Dt%.**18.02.2016 ప్రకారం ప్రారంభ దశలో ఈప్రాజెక్టు నిర్మాణ వ్యయం 7,926 కోట్ల రూపాయలతో 34 నెలల్లో ఈప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 75 టిఎంసిలు కాగా 6.5 లక్షల ఎకరాలకు సాగు నీరనదించడం ప్రాధానోద్దేశ్యం.

కొందరరు నేతలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం దుర్బుద్ధితో ఏజెన్సీ, గిరిజన ప్రాంతాలపై, ప్రజలపై వివక్ష పూరితంగా వ్యవహరించి సీతారామ ప్రాజెక్ట్ ప్రతిపాదిత నమూనాను సమూలంగా మార్చి, సీతారామ ప్రాజెక్ట్ లక్ష్యాన్ని దెబ్బతీశారు. దురుద్దేశ్యంతో కుట్ర పూరితంగా వ్యవహరించి ఈప్రాజెక్టు ప్రతిపాదిత నమూనా (DPR) ను, కాలువల నిర్మాణ దీశాను మార్చారు, **G.O.M.S NO.72, I & CAD (Project-III) Department Dt%.**02.08.2018 ప్రకారం రీడిజైన్ చేస్తూ గోదావరి నదిపై వేరు వేరు ప్రాంతాల్లో 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజీవ్ సాగర్ (దుమ్ముగూడెం ఆనికట్) మరియు ఇందిరా సాగర్ (రుద్రం కోట) ప్రాజెక్ట్ లను విలీనం చేస్తూ సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు (SRLIP) గా నామకరణం చేశారు. సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణ వ్యయాన్ని రూ.13,243 కోట్ల రూపాయలకు పెంచారు. ఇటీవల ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సీతారామా ప్రాజెక్టు నిర్మాణ వ్యయాన్ని 19,800 కోట్లకు పెంచారు. సీతారామా ప్రాజెక్టు రీడిజైన్ ద్వారా 6,74,387 ఎకరాల భూమికి సాగునీరు అందించాలని నిర్ణయించగా అందులో నూతన ఆయకట్టు 3,28,853 ఎకరాలు కాగా, నాగార్జున సాగర్ ఆయకట్టు మరియు ఇతర నీటివనరుల ద్వారా సాగవుతున్న 3,45,534 ఎకరాల సాగు భూమికి నీటిని స్థిరీకరించడం. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానకి L&T కనస్ట్రక్షన్, **KNR** కనస్ట్రక్షన్, **ACPL, SVK** మెఘా ఇంజనీరింగ్ ఇన్ఫ్రా స్ట్రక్షర్ లిమిటెడ్ (MEIL) కంపెనీలకు కాంట్రాక్ట్ లు కట్టబెట్టారు. ఈ ప్రాజెక్ట్ కు సంబందించి అధికారిక వెబ్ సైట్ లలో పొంతన లేని అంశాలను, ప్రాజెక్ట్ మ్యాపులను ఉంచడం, అసలు విషయాలను, %+.ూ% లను ఉంచకపోవడం వెనకాల దురుద్దేశ్యం లేకపోలేదు. నిర్మాణ పనులు సగం కూడా పూర్తి కాకుండానే 80 నుండి 90% పనులు పూర్తి అయ్యాయని అబద్ధాలు ప్రచారం చేస్తూ ఆగమేఘాలమీద ఆగస్ట్ 15, 2024న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఏన్కూరు లింకు కెనాల్ ప్రారంభించి సాగర్ కలువకు నీళ్ళు వదిలారు. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం 10 వేల కోట్ల రూపాయల ప్రజా ధనం ఖర్చు పెట్టారు, కానీ ఇప్పటివరకు కొత్త ఆయకట్టు లోని ఒక్క ఎకరానికి కూడా నీళ్ళు ఇవ్వలేదు. ఈ ప్రాజెక్ట్ పనులు ప్రారంభించి తొమ్మిది సంవత్సరాలు గడిచినప్పటికి రాజీవ్ సాగర్ (దుమ్ముగూడెం) ఆయకట్టు ప్రాంతాలకు కాలువలు రాలేదు, నీళ్ళు రాలేదు. వస్తాయన్న నమ్మకం కూడా ఈ ప్రాంత ప్రజలకు లేదు. ఈ ప్రాంత ప్రజలు, నేతలు కారకులను బహిరంగంగానే నిందిస్తున్నారు. రీడిజైన్ ద్వారా రాజీవ్ సాగర్ (దుమ్ముగూడెం ఆనికట్) మరియు ఇందిరా సాగర్ (రుద్రం కోట) ప్రాజెక్ట్ ల ఆయకట్టును సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరిధిలోకి తెచ్చారు. ఈ రెండు ప్రాజెక్ట్ ల కలయిక ఒకప్పటి ఆంధ్రా తెలంగాణ ప్రాంతాల కలయికను పోలీ ఉండడమే గాక సమైక్య ఆంధ్ర ప్రదేశ్ లో తెలంగాణ నీళ్ళను, నిధులను ఆంధ్ర ప్రాంతానికి తరలించిన మాదిరిగానే రాజీవ్ సాగర్ (దుమ్ముగూడెం ఆనికట్) నీళ్ళను, నిధులను రాజీవ్ సాగర్ ఆయకట్టు ప్రాంతాలకు చెందకుండా కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతూ, ఇందిరా సాగర్ (రుద్రం కోట) ప్రాజెక్ట్, నాగార్జున సాగర్ ఆయకట్టు ప్రాంతాలకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. నాడు పరాయి పాలకులు చేసింది అన్యాయమే. నేడు స్వంత పాలకులు చేస్తుంది కూడా ముమ్మాటికి అన్యాయమే. దీన్ని స్వంత ప్రజల గొంతు కోసే చర్యగా బాదిత ప్రాంతాల ప్రజలు చర్చించుకుంటున్నారు.

సీతారామా ప్రాజెక్ట్ మొట్టమొదటి ప్రతిపాదిత నమూనాను మార్చుడం, నిర్మాణ వ్యయాన్ని అసలుకు రెండు రెట్లు అధికంగా పెంచడం, రోళ్లపాడు/సీతారామప్రాజెక్ట్ ను మరియు కాల్వలను రద్దు చేయడం తదితర నిర్ణయాల వల్ల ఏజెన్సీ నియోజక వర్గంగా ఉన్న ఇల్లందు మరియు మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాల్లోని భూములకు ఈప్రాజెక్టు ద్వారా చుక్క నీరు అందకుండా చేస్తున్నారు. సీతారామా ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోకి వస్తుందన్న కారణంతో ఇల్లందు నియోజక వర్గం, గార్ల మండలంలో పాఖాలేరుపై అర్థ శతాబ్దకాలంగా అమలుకు నోచుకోని మున్నేరు ప్రాజెక్టు ప్రతిపాదనను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రక్కన పెట్టారు లేదా విరమించుకున్నారు. కృష్ణ నదిపై నందికొండ వద్ద నిర్మించాల్సిన నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ను 10 కిలోమీటర్ల దిగువన నిర్మించి ఉమ్మడి వరంగల్ ఖమ్మం జిల్లాల సరిహద్దు ప్రాంతాలైన ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాలకు నీళ్ళు రాకుండా చేసి అప్పటి ఆంధ్రప్రదేశ్ పాలకులు ఈ ప్రాంతానికి మొదటి సారి అన్యాయం చేశారు. 50 సంవత్సరాలుగా పాఖాలేరుపై మున్నేరు ప్రాజెక్ట్ నిర్మించకుండా సర్వేల పేరుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకులు ఈ ప్రాంతానికి రెండ పర్యాయం అన్యాయం తలపెట్టారు. తెలంగాణ ఏర్పడ్డాకా కేసీఆర్ మున్నేరు ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ప్రక్కన పెట్టడం వల్ల ఈ ప్రాంతానికి మూడవ దఫా అన్యాయం జరగింది. సీతారామా ప్రాజెక్ట్ రీడిజైన్ పేరుతో తుమ్మల నాగేశ్వరా రావు సీతారామా ప్రాజెక్ట్ నీళ్ళను నాగార్జున సాగర్ ఆయకట్టుకు తరలించుకు పోవడం మూలంగా ఈ ప్రాంతానికి నాలుగోవ సారి అన్యాయం జరగింది. ఏజెన్సీ గిరిజన ప్రాంతం కావడంతో ఈ ప్రాంతానికి అన్యాయం చేయడం పాలకూలకు అలవాటుగా మారి పోయింది. నిరంతరం అన్యాయాలను భరించడం ఈ ప్రాంత ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు అలవాటై పోయింది. ఆదివాసీ గిరిజన ప్రజలు, ప్రజాప్రతినిధులున్న ఈ ప్రాంత నీళ్ళను నిధులను వేరే ప్రాంతాలకు మళ్లించడం, వివక్ష చూపడం, అగ్రకుల ఆదిపత్య నాయకుల వక్ర బుద్ధికి సీతారామా ప్రాజెక్ట్ నిదర్శనం. ఈ ప్రాంత ప్రజల నీళ్ళ గోస తీరేదెప్పుడో పాలకులే సమాధానం చెప్పాలి.

సీతారామా ప్రాజెక్ట్ మెదటి ప్రతిపాదన నమూనాను సమూలంగా మార్చి, ప్రాజెక్ట్ కాలువల దిశను మళ్లించి, రోళ్లపాడును రద్దు చేయించడం అధికార దుర్వినియోగానికి, అవినీతికి పాల్పదడమే అవుతుంది. మొదటి ప్రతిపాదిత సీతారామ ప్రాజెక్ట్ నమూనాకు ఆతర్వాత చేసిన రీడిజైన్ పూర్తి విరుద్ధంగా/తేడాగా ఉందని గోదావరి రివర్ బోర్డ్ అథారిటీ తన వార్సిక నివేదిక 2018-19( పేజీ నం.31, పేరా నం.7.4.2) లో సైతం స్పష్టం చేసింది. ఇల్లందు మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాల ప్రజలు త్రాగు, సాగు నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంధర్భంలో సీతారామ ప్రాజెక్ట్ మొదట ప్రస్తావించిన డిపిఆర్ ను సమూలంగా మార్చేసి పనులు చేస్తున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉండి సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులు పర్యవేక్షించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా మంత్రిగా కొనసాగడం, అలైన్మెంట్ మార్చి రోల్లపాడును రద్దు చేయడంతో ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాలకు నీళ్లు ఇవ్వకుండా అన్యాయానికి తెరలేపారు. రెండు సంవత్సరాలలో పూర్తి చేయాల్సిన ఈ ప్రాజెక్ట్ పనులను తొమ్మిది సంవత్సరాలైన పూర్తి చేయకపోవడం, ఈ ప్రాజెక్ట్ నమూనాను సమూలంగా మార్చుడం, ఈ ప్రాజెక్ట్ మొదటి ప్రతిపాధిత ఆయకట్టును విస్మరించడం, ఈ ప్రాజెక్ట్ బాదిత ప్రాంతాలపై వివక్ష చూపడం, కనీసం ఒక్క పంటకైనా నీరు లేని ప్రాంతాలను కాదని, నీళ్ళు సమృద్ధిగా ఉండి పంటలు పండుతున్న నాగార్జున సాగర్ ఆయకట్టుగా ఉన్న సత్తుపల్లి, కల్లూరు, వైరా, ఖమ్మం, పాలేరు ప్రాంతాల రెండవ పంటకు నీళ్ళను తరలిస్తూ స్థిరీకరించడం, ఈ ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయాన్ని 150% వరకు పెంచడం, ప్రాజెక్ట్ నిర్మాణ పనులను కాలయాపన చేయడం. ప్రాజెక్ట్ పర్యవేక్షణ లోపించడం, కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అభియోగాలు మోపబడ్డ కాంట్రాక్ట్ కంపెనీలకె సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ లు కట్టబెట్టడం, లెక్కకు మించి కాంట్రాక్ట్ కంపెనీలకు టెండర్లు ఇవ్వడం. ప్రాజెక్ట్ కాలువలను ఇష్టారితిన మళ్లించడం, అధికార దుర్వినియోగం. ఆర్థిక దుర్వినియోగం, స్వార్ధపూరిత రాజకీయ ప్రయోజనాలు వెరసి సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రారంభం నుండి గందరగోళంలో కొనసాగుతుంది. ఈ ప్రాజెక్ట్ ప్రధాన కాలువల నిర్మాణ నాణ్యతలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత సంవత్సరం ప్రాధాన కలువలకు రెండు చోట్ల గండ్లు పడి పంటపొలాలు మునిగిపోయాయి. ఈ సంవత్సరం ములకలపల్లి మండలంలోని వీకే రామవరం సమీపంలో పాసేజ్ పిల్లర్ కూలిపోయి సుమారు 200 మీటర్ల కాంక్రీట్ లైనింగ్ దెబ్బతినడంతో ఈ ప్రాజెక్ట్ కాలువల నిర్మాణ నాణ్యతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒక్కరిద్దరి రాజకీయ రాజకీయ ప్రయోజనాలకు సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ బాలిపశువుగా మారింది. సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అవినీతి అక్రమాలలో మరో కాళేశ్వరం ప్రాజెక్ట్ గా మారింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రీడిజైన్ పేరుతో జరిగిన తప్పిదాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం యధాతాదంగా కొనసాగించడాన్ని స్థానిక ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. బాదిత ప్రాంతాల ప్రజలు, నాయకులు విద్యావంతులు మేధావులు బావజాల వ్యాప్తిని చేస్తూ ప్రజా ఉద్యమాలకు సిద్ధమవుతున్నారు.

"సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ రీడిజైన్ పేరుతో మొదటి ప్రతిపాదిత ప్రాంతాలకు నీళ్ళు ఇవ్వకపోవడం పూర్తిగా అన్యాయం, అక్రమం. అధికారాన్ని అడ్డుపెట్టుకొని గోదావరి నీళ్ళను సీతారామా ప్రాజెక్ట్ ఆయకట్టు ప్రజలకు ఇవ్వకుండా కృష్ణా నది పరీవాహక ప్రాంతంగా ఉన్న నాగార్జున సాగర్ ఆయకట్టు ప్రాంతానికి అక్రమంగా తరలించుకు పోవడం సహజ న్యాయ సూత్రాలకు, జాతీయ అంతర్జాతీయ జల నియమాలకు పూర్తి విరుద్ధం.

ఈ అక్రమ నీళ్ళ తరలింపు మానవ హక్కుల ఉల్లంఘనకు, రాజ్యంగా ఉల్లంఘనకు పాల్పడడమే అవుతుంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి భాద్యత వహించవలసి ఉంది"

. సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ రీడిజైన్ పేరుతో ప్రాజెక్ట్ అంచనా వ్యయాన్ని వేల కోట్ల రూపాయలకు పెంచడం వల్ల ప్రజా ధనం దుర్వినియోగం అవుతుంది. ప్రతిపాదిత ప్రాజెక్ట్ లక్ష్యాన్ని దెబ్బ తీసేలా రీడిజైన్ చేయడం అవినీతి అక్రమాలకు పాల్పడడమే. గత ప్రభుత్వంలో మరయు ప్రస్తుత ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రిగా పని చేస్తున్న ఖమ్మం జిల్లా సత్తుపల్లి ప్రాంతానికి చెందిన తుమ్మల నాగేశ్వరా రావు కనుసన్నల్లో ఈ ప్రాజెక్ట్ రీడిజైన్ జరిగి నిర్మాణం జరుగుతుంది. మొత్తంగా సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అధికార దుర్వినియోగానికి, ఆర్థిక దుర్వినియోగానికి, అవినీతి అక్రమాలకు కేంద్ర బిందువుగా మారింది. తుమ్మల నాగేశ్వరా రావును మంత్రి పదవి నుండి తొలగించాలి. ఈ ప్రాజెక్ట్ పనులను పర్యవేక్షిస్తున్న సంబంధిత ఉన్నతాధికారులపై చర్యలు చేపట్టాలి. గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ అథారిటీ, సిడబ్ల్యూసి, కేంద్ర జలవనరుల శాఖ కల్పించుకొని సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అనుమతులను రద్దు చేస్తూ, ప్రాజెక్ట్ పనులను నిలిపివేయాలి. ఈ ప్రాజెక్ట్ అవినీతి అక్రమాలపై, అధికార దుర్వినియోగం, ప్రజా ధనం దుర్వినియోగంపై జాతీయ స్థాయిలో విచారణ చేపట్టాలి. ఈ ప్రాజెక్ట్ పాత మరియు క్రొత్త డిపిఆర్ (**DETAILED PROJECT REPORT**) లను బయట పెట్టాలి. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ ప్రారంభం నుండి నేటి వరకు తీసుకున్న అధికారిక నిర్ణయాలపై, ప్రాజెక్ట్ నిర్మాణ పనులపై శ్వేత పత్రం విడుదల చేయాలి. సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మొదటి డిపిఆర్ ను అమలు చేస్తూ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని చేపట్టి, మొదటి ప్రతిపాదిత ప్రాంతాలు మరియు బాదిత ప్రాంతాలైన ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ శాసన సభ నియోజక వర్గాలకు సాగు, త్రాగు నీరు అందించాలి.

**(సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ జల కుట్రలను, అక్రమ నీటి తరలింపును నిరసిస్తూ)**

**19.04.2025**

# సిద్ధాంతాలు విలువల రాజకీయాలు" గురించి మాట్లాడిన మానుకోట ఎమ్మెల్యే..

### ముఖ్యంగా కార్యకర్తల పునాది,విలువల రాజకీయాల అంటే ఏమిటో విప్పి చెప్పారు

"కార్యకర్తల పునాది బలంగా ఉంటేనే కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంటుందని. సిద్ధాంతాలు విలువలతో కూడిన రాజకీయాలను కాపాడాలని మానుకోట డైనమిక్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ అన్నారు. హనుమకొండ హరిత హెూటల్లో ఏఐసీసీ పిలుపుమేరకు రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తేజావత్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఆదివాసి కాంగ్రెస్ కార్యకర్తల శిక్షణ సదస్సు, బునియాది ఆదివాసి కార్యకర్త సమ్మేళన శిక్షణ కార్యక్రమానికి శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ హాజరై మాట్లాడారు..ఆయన తో పాటు డీసీసీ ప్రసిడెంట్ జెన్నారెడ్డి భారత్ చందర్ రెడ్డి పాల్గొన్నారుకాంగ్రెస్ పార్టీ కలకాలం దేశం లో వర్ధిల్లాలి అంటే కార్యకర్తల ప్రాముఖ్యత ను అద్భుతం గా తెలియజేశారు. మొదట కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన అనంతరం ప్రసంగించారు"




**తొలి సమయం మహబూబాబాద్ ఏప్రిల్ 19:**
ముఖ్యంగా కార్యకర్తల పునాది గురించి మాట్లాడుతూ... కార్యకర్తలు బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుంది అన్నారు. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తూ పార్టీ సిద్ధాంతాలను తెలియజేసేందుకే ఈ శిక్షణ కార్యక్రమం అన్నారు.ఈ కార్యక్రమాన్ని అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు.ప్రతి పౌరుడు ఆత్మగౌరవంతో బ్రతికే స్వేచ్ఛను కల్పించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.మహాత్మా గాంధీని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను గౌరవించుకోవాలనే ఉద్దేశ్యం తోనే ఈ శిక్షణ కార్యక్రమాన్ని పెట్టారని, వినియోగం చేసుకోవాలన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగంపై చేస్తున్న దాడిని పేదవర్గాలపైన చేస్తున్న దాడిగా చెబుతూ.. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ చేపట్టారని తెలియజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సామాజిక ఆర్థిక విద్య రాజకీయాల్లో అందరికీ సమాన అవకాశాలు కల్పించారని తెలియజేశారు. రాజ్యాంగాన్ని భద్రంగా కాపాడుకుంటేనే రాజ్యాంగం మనలను భద్రంగా కాపాడుతుందని ఎంచక్కా చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, ప్రభుత్వ విప్పు డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటో రామచంద్రనాయక్ ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి నాయిని రాజేందర్రెడ్డి కడియం శ్రీహరి మానుకోట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఇనుగాల వెంకటరాంరెడ్డి నూనావత్ రాధా ఆదివాసి కాంగ్రెస్ కన్వీనర్ రాహుల్ బల్జి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు



### ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడోత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 19
అనుమాండ్ల మాధవరెడ్డి స్మారకంగా. తొర్రూరు పట్టణ కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ఆవరణంలో ఏర్పాటుచేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఆహ్వానిత వాలీబాల్ క్రీడోత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు..అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఆహ్వానిత వాలీబాల్ క్రీడోత్సవాలు నిర్వహించడం చాలా సంతోషకరమని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నామని, క్రీడలనేటివి మానసిక ఉల్లాసం కోసం, పోట్టి తత్వాన్ని పెంపొందిం చేందుకు దోహదప డతాయని, ప్రభుత్వ ఉద్యోగలలో క్రీడలతో ఉద్యోగ అవకాశాలు కూడా పొందవచ్చని పాలకుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా మంచి క్రీడాకారులు ఉన్నారని, ప్రతి క్రీడను క్రమశిక్షణ నైపుణ్యంతో క్రీడలు ఆడాలని సూచించారు.పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాన్ల తిరుపతి రెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ మండల, జిల్లా, రాష్ట్రా నాయకులు, క్రీడా ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి డైరెక్టర్ల సమావేశంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలపై చర్చించాలి

### వారి కనీస వేతనాలను పెంచాలి:కార్మికులకు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నేత ఐ కృష్ణ డిమాండ్




**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 19**
రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 30 వేల మంది సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను త్వరలో హైదరాబాద్ సింగరేణి భవన్లో జరిగే డైరెక్టర్ల సమావేశంలో చర్చించి వారి వేతనాలను పెంచాలని కోలిండియా వేతనాలను అమలు చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర అధ్యక్షులు ఐ క్రిష్ణ పిలుపునిచ్చారు.ఈరోజు రైటర్ బస్తిలోని కొత్తగూడెం ఐ ఎఫ్ టి యు కార్యాలయ%శీ% నందు ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు కే.సారంగపాణి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో వారి ప్రసంగిస్తూ సింగరేణి మేనేజ్మెంట్ 1000 కోట్ల లాభంలో ఉందని చెబుతున్న ఎందుకు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచడం లేదని వారి సమస్యలను పరిష్కరించడం లేదని వారి కనీస అవసరాలు తీర్చడం లేదని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు భాగంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలేదని ఇప్పటివరకు జరిగిన సింగరేణి స్ట్రక్చర్ సమావేశంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఊసే ఎత్తలేదని ఇది సరైనది కాదని వారన్నారు. సింగరేణి కాంటాక్ట్ కార్మికుల శ్రమ లేకుండా సింగరేణి లాభాల్లో లేదని ఈ విషయాన్ని సింగరేణి మేనేజ్మెంట్ గుర్తించాలని వారు అన్నారు సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు జాతీయ సెలవు దినాలను వారి వేతనాలను ఇవన్నీ రేపు డైరెక్టర్ ల సమావేశంలో చర్చించి కోల్ ఇండియా వేతనాలను అమలు చేయాలని వారు అన్నారు. ఈసారి సింగరేణి ఎన్నికల్లో కాంట్రాక్ట్ కార్మికులకు ఓటు హక్కు కల్పించాలని ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్స్ ని కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వాలని సింగరేణి క్వార్టర్స్ ను కూలగొట్టి ప్రభుత్వానికి ఇవ్వడాన్ని ఐ ఎఫ్ టి యు తీవ్రంగా వ్యతిరేకిస్తుంది కార్మికులకు ఇవ్వాలని వారు అన్నారు. సింగరేణి క్వార్టర్స్ ను కూలగొట్టి ప్రభుత్వానికి ఇస్తూ బలవంతంగా కార్మికులను నివాసం ఉంటున్న ప్రజలను ఖాళీ చేయించడం సరైనది కాదని వారన్నారు తక్షణమే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతన చట్టాలను అమలు చేసే విధంగా ప్రభుత్వాలు పూనుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక హక్కులను కాలరాసే 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా చేయడని వ్యతిరేకించాలని,ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక వర్గాన్ని కట్టి బానిసత్వానికి గురి చేసే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్ బిజెపి సర్కార్ తెచ్చే లేబరు కోడ్ ల రద్దుకై పోరాటాన్ని తీవ్రతరం చేయాలని కోరుతూ కార్మిక వర్గం అంత 139వ మేడే జరపాలని ఆయన పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు కే సారంగపాణి,రాష్ట్ర నాయకులు డి ప్రసాద్,గౌని నాగేశ్వరరావు,ఎండి రాశుద్దిన్, జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్,కోశాధికారి మోతుకూరి మల్లికార్జునరావు,జిల్లా నాయకులు రావూరి ఉపేందర్రావు ,సురేష్,మారుతిరావు,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భోగ్ బండారు కార్యక్రమం విజయవంతం చేయాలి


### మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్

**తొలి సమయం తంతాలపల్లి ఏప్రిల్ 19**



డోర్నకల్ శాసనసభ్యుడు రామచంద్రనాయక్ సూచన మేరకు దంతాలపల్లి మండలంలోని బంజారా నాయకులు మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కార్యకర్తలు మరిపెడ మండల పరిషత్ కార్యాలయంలో రేపు 20వ తేదీన జరిగే బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ బండారు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రకటనలో కోరారు.

# పదవి విరమణ మహెూత్సవ కార్యక్రమం




**తొలిసమయం, ఇల్లందు.ఏప్రిల్ 19**
ఇల్లందు మెయిన్ రోడ్డు హైస్కూల్ నందు పనిచేయుచున్న టీ వి ఆర్ ఎన్ స్వామి గారు ఇల్లందు మండల ఎం ఈ ఓ గా బాధ్యతలు నిర్వహించి పుట్టినరోజు, పదవి విరమణ కార్యక్రమం ఒకే రోజు జరుపుకోవడం చాలా సంతోషం ఇట్టి కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి హరిలాల్ అక్షర శిల్పి కి ఈనెల 30 తో పదవి విరమణ కావున పుట్టినరోజు జరుపుకోవటం విశేషం అని కొనియాడుతూ గత ఉద్యోగంలో విద్య అభివృద్ధిపై కృషిచేసిన వ్యక్తి రాష్ట్ర కార్యదర్శి సీనియర్ నాయకులు ఎస్ పూర్ణచంద్రరావు సీనియర్ నాయకులవారితో పనిచేసిన అనుభవాలు పంచుకున్నారు వృత్తి రీత్యా ఏ సమస్య వచ్చినా పరిష్కరించే సత్తా కలిగిన వ్యక్తి అని కొనియాడారు.రాష్ట్ర కౌన్సిలర్ పి శ్రీనివాస రావు సీనియర్ నాయకులు జిల్లా కార్యదర్శి జి భాగ్య రావు సీనియర్ నాయకులు వారి జీవిత అనుభవ విశేషాల గురించి తెలియజేశారు. మాజీ ఎంఈఓ డి స్వామి దాసు గారు వారు చేసిన కృషి చాలా ఉన్నదని పొగుడుతూ కొనియాడారు, జిల్లా ఉపాధ్యక్షురాలు జే సరళ గారు వారు చేసిన కృషి అభినందించారు. ఇల్లందు మండల టిపిటిఎఫ్ అధ్యక్షులు వెంకట్రా%శీ% ప్రధాన కార్యదర్శి పి సర్వేశ్వరరావు, మాజీ జిల్లా కార్యదర్శి బి బాలు గారు, కే లక్ష్మీనారాయణ, బి రాములు, బి రాజారత్నం, బి శివ,బి రమేష్, డీబీకే పూర్ణిమ, నీలిమ, జి కవిత, టి రాధ, నాగమణి, వి రాధాకృష్ణ, బి శివ, మొదలైన వారు పాల్గొన్నారు.

# బాధితుల కుటుంబాలను పరామర్శించిన డిసిసిబి డైరెక్టర్ మల్లి బాబు యాదవ్



**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 19**
ఇటీవల అనారోగ్యంతో మరణించిన కామేపల్లి మండలం, పండితాపురం గ్రామానికి చెందిన బానోత్ రాములు మరియు రుక్కి తండ గ్రామపంచాయతీ బండిపాడు గ్రామానికి చెందిన కుర్సం బిక్షంగారి దశదినకర్మ కార్యక్రమాలలో డిసిసిబి డైరెక్టర్, మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలవేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ యజమానిలేని లోటు ఆ కుటుంబానికి ఎంతో నష్టమని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబాలను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, నేనున్నాను అంటూ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బానోత్ నరసింహ నాయక్, బానోతు భీముడు, బానోత్ వీరన్న, బాసు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, మేకల మల్లికార్జునరావు, కుర్సం రవి కుర్సం నాగేశ్వరరావు, కుర్సం శ్రీనివాస్, గుగులోత్ రవి జాటోత్ మంగుతు,, ముత్తెబోయిన సత్యనారాయణ, జాటోత్ సుక్కో, నాగరాజు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ వైద్యులు రాచర్ల నరసయ్య మృతి

**తొలి సమయం, ఇల్లందు. ఏప్రిల్ 19**



ఇల్లందు పట్టణంలోని అంబజార్ కు చెందిన డాక్టర్ నర్సయ్య (88) తెల్లవారుజామున మూడు గంటలకు గుండెపోటుతో మృతి చెందారు. ఎన్నో దశాబ్దాలుగా ఇల్లందు పట్టణం మండల పరిసర ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు చేస్తూ ఎంతో కృషి చేశాడు. వారి మరణం పట్ల ఆర్ఎంపీ డాక్టర్లు, వారి అసోసియేషన్ అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు తో పాటు, కుటుంబ సభ్యులు దిగ్భ్రాంతి చెందారు. ఆయన మృతి పట్ల ఇల్లందు మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణ్ రావు, ప్రభుత్వ వైద్యురాలు సాయి చరిష్మా ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### బొడ్రాయి, ఉప్పల మల్లన జాతర, కాటమయ్య జాతరలలో

## పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి సమయం కొడకండ్ల ఏప్రిల్ 19**

దేవరుప్పల మండలం లో పంచముకి ఆంజనేయ స్వామి ఆలయంలో పూజారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధికి మరియు గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తాం అని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంచుతాయి. సంస్కృతి, సంప్రదాయాలను రక్షించుకోవడానికి ఇలాంటి ఉత్సవాలు చాలా అవసరం" అని అన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, మహిళ నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు..

## బిఆర్ఎస్ నుండి బీజేపీలోకి చేరికలు

**జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి దే విజయం**

**వరంగల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**తొలి సమయం, డిస్క్ హైదరాబాద్ ఏప్రిల్ 19:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిదే విజయం అని వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో బీజేపీలోకి చేరికలు ప్రారంభం అయ్యాయి, నర్సంపేట రూరల్ మండలం అధ్యక్షులు తనువుల అంబేద్కర్ మరియు మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము అధ్యక్షతన నర్సంపేట రూరల్ మండలంలోని నర్సింగాపురంలో సమావేశం జరిగింది ఈ సందర్బంగా చేరికల కార్యక్రమం నిర్వహించారు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రాధారపు అనిల్ మరియు భూక్య అనిల్ అలాగే ఇటుకాల పెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర శ్రీకాంత్ బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి వీరికి సాధారంగా బీజేపీ కండువా కప్పి స్వాగతించారు.

## బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ రజోత్సవ సభ ఏర్పాట్లు జరుగుతున్నాయి



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 19**

ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరుగనున్న పార్టీ రజతోత్సవ సభ నేపథ్యంలో, 1250 ఎకరాల స్థలాన్ని కేటాయించి 25 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ రజోత్సవ సభ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అందులో భాగంగా 10 లక్షల వాటర్ బాటిల్స్, బట్టర్ మిల్క్ ప్యాకెట్స్, వెహికల్ పార్కింగ్ కోసం 1000 ఎకరాల స్థలం మరియు మహిళల కోసం మరుగు దొడ్ల సౌకర్యం కూడా కల్పిస్తామని తెలియజేయడం జరిగింది ఈ సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు,మరియు సభ విజయవంతంలో అందరూ భాగస్వాములు కావాలని ఈ సభను విజయవంతం చేయాలని కెసిఆర్ ఆదేశాల మేరకు రైతులతో మాట్లాడి ఈ స్థలం కేటాయించడం జరిగిందని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,సతీష్ రావు, మొహమ్మద్ నయీం బిఆర్ఎస్ మైనారిటీ నాయకులు తెలపడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వమని చేసేది ఏమీ లేదు అని ముస్లింలకు ఒక మినిస్టర్ సీటు కూడా ఇవ్వకపోవడం ముస్లిం ఓట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడం చాలా బాధాకరమని మహమ్మద్ నయం తెలిపారు రానున్న రోజులలో బిఆర్ఎస్ ప్రభుత్వం కచ్చితంగా వస్తుందని ప్రజలు కోరుతున్నారు అని పేర్కొన్నారు కెసిఆర్ చచుడో తెలంగాణ వచ్చుడో అని నినాదంతో బంగారు తెలంగాణ సాధించడం జరిగింది అని తెలియజేయడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నూతన భూ చట్టంతో భూ సమస్యలు పరిష్కారం

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 19**

హనుమకొండ వడ్డేపల్లి సమీపంలోని వీ ఆర్ బాంక్వెట్ హాల్ లో హనుమకొండ మండల స్థాయి భూభారతి చట్టం, రైతుల చట్టం అవగాహన సదస్సు సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు హనుమకొండ నూతన భూ చట్టం భూభారతి ద్వారా భూసమస్యలు పరిష్కారమవుతాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.రైతుల సమస్యలను తెలుసుకునేందుకు, భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం గురించి తెలియజేసేందుకే భూ భారతి చట్టం అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వడ్డేపల్లికి చెందిన రైతుల సమస్యలను పరిష్కరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ముందుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. ధరణి పోర్టల్ వచ్చిన తరువాత రైతులు, భూ యజమానులు ఇబ్బందులు పడ్డారని, ఆ ఇబ్బందులను తీసేయడానికే ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. 26డివిజన్లలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. అభివృద్ధి చేస్తుండగా సహకరించాలని కోరారు. డివిజన్లను అభివృద్ధి చేయడానికి తనతో పాటు అధికారులను వెంట తీసుకెళ్తూ అక్కడి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టం భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయాన్నారు. రాష్ట్రంలో భూసమస్యల పరిష్కరించేందుకు రైతులు, ప్రజలు, మేధావుల అభిప్రాయాలు, సూచనలతో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు.

పేదల సంక్షేమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందన్నారు. రైతులు భూ యజమానులు ఏవైనా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ధరణిలో లేదని, కానీ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలో సమస్యలు, అభ్యంతరాలు తెలియజేసే అవకాశం కల్పించిందన్నారు. రైతులు, భూ యజమానులు భూభారతి చట్టం ద్వారా తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. తమ సమస్యలను హెల్ప్ డెస్క్ లో అందజేయవచ్చున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా భూభారతి చట్టంలోని అంశాలను ముద్రించిన గోడప్రతులను ఆవిష్కరించారు. రైతులు జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను శాలువాతో సత్కరించారు.కాగా హనుమకొండ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, భూ యజమానులు, ప్రజలు తమతమ భూసమస్యలు, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ అవగాహన సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతులు, భూయజమానులు అడిగిన ప్రశ్నలకు భూభారతి చట్టం ద్వారా వాటికి ఉన్న పరిష్కారాలను తెలియజేస్తూ హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ సమాధానాలిచ్చారు. భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను ఆర్డీవో చదివి వినిపించారు. చట్టంలోని వివరాలను తెలియజేసే కరపత్రాలను రైతులు, భూ యజమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, హనుమకొండ నాయబ్ తహసీల్దార్ రంజిత్ కుమార్, మండల వ్యవసాయ అధికారి శ్రీలత, ఇతర అధికారులతో పాటు హనుమకొండ మండలంలోని వివిధ గ్రామాల రైతులు, భూయజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యంతో సహపంక్తి భోజనం

### ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 19**

వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని ముద్దునూరులో సన్న బియ్యం లబ్ధిదారుడు దిద్దే సరోజన చేరాలు కుటుంబ సభ్యులతో కలిసి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ అడిగారు. మీతో కలిసి భోజనం చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగానే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, సామాన్య ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. గతంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండగా వాటిని చాలా మంది లబ్ధిదారులు తినేందుకు విముఖత చూపుతూ ఇతరులకు విక్రయించేవారని, సన్నబియ్యం మార్కెట్‌లో కొనుక్కుని తినేవారన్నారు. ప్రభుత్వంపై భారం పడుతున్నా పేద సామాన్య ప్రజలు కడుపునిండా తినేందుకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని,పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు.సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని,పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు సూచించారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని,పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు. సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని,పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూరేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేసిన సన్నబియ్యం భోజనం చాలా బాగుందని, మన ప్రాంతంలో రైతులు పండించిన వరిధాన్యపు బియ్యాన్ని మనం తినే అవకాశం దక్కడం అదృష్టంగా భావించాలని అన్నారు. గతంలో ఎన్నడు లేనివిధంగా రేషన్ దుకాణాల్లో బియ్యం నిల్వలు లేకుండా ప్రతీకార్డుదారు సన్నబియ్యం తీసుకెళ్తున్నారన్నారు. ఇప్పటి వరకే రేషన్ దుకాణాల్లో 90శాతం పంపిణీ పూర్తి అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కాలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ ఉమారాణి, జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జెకే ఓసి నిర్వాసితులు జి.యం ఆఫీస్ ఎదుట ధర్నా

### జి.యం కు వినతిపత్రం అందించిన సిపిఎం




**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 19**

ఇల్లందు పట్టణంలో జేకే ఓపెన్ కాస్ట్ విస్తరణలో భాగంగా ఆనాడు ప్యాకేజీ అందక నష్టపోయిన నిర్వాసితులకు సింగరేణి యాజమాన్యం నిర్వాసితులలో కొంత మందికి జేకే క్వార్టర్స్ లో నివాసం కొరకు ఇచ్చిన క్వార్టర్స్ ను ఖాళీ చేయించి కూల్చడానికి చేస్తున్న ప్రయత్నలను విరమిం చుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు సింగరేణి జియం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం జి.యం కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి మాట్లాడుతూ జెకే ఓసి విస్తరణలో నష్టపోయిన వారికీ ఎటువంటి ఆధారం చూపించకుండా ఇచ్చిన క్వార్టర్స్ నుండి బలవంతంగా పంపించి వేయాలని సింగరేణి అధికారులు చూస్తున్నారని అన్నారు.ఆనాటి ఆర్డీఓనే స్వయంగా ఇచ్చిన స్థలలు కేటాయించిన పట్టాలను చెల్లవని, ఇవి తాము ఇచ్చిన పట్టాలు కావని, నకిలీ పట్టాలు అని అధికారులు అనడం హాస్యాస్పదం ఉందని అన్నారు.పట్టాలు ఇచ్చిన అధికారులే నకిలీ పట్టాలు అనడం పలు అనుమానాలకు దారి తీస్తుందని అన్నారు. నిర్వసితులు కొద్దీ మంది మాత్రమే ఉన్నారనే ఆలోచనతో అధికారులు పట్టించుకోకుండా భయపెట్టి, బెదిరించి బయటకు పంపాలని చూస్తున్నారని నిర్వసితులందరికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిర్వాసితులకు ప్రత్యన్మయం చూపిన తర్వాతనే ఖాళీ చేయించాలని లేని పక్షం లో ఉద్యమలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఆనాడు ప్యాకేజీ విషయం లో అనేక అవకతవకలు జరిగాయని ఈ విషయం ను జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.నిర్వసితులందరికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు పోరాడుతామని అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎ నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, వజ్జ సురేష్ మరియు జేకే ఓసి నిర్వసితులు అశోక్ పాసి, సరస్వతి పాసి, లలిత, చంద్రకళ,సుభద్ర, పార్వతి పాసి, కిషోర్, బాబూలాల్ పాసి, అనిల్, కుమారస్వామి, ఎల్లమ్మ, నర్సయ్య, లావణ్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101